**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.09-2018.**

## మహిళ హత్య మరియు దోపిడీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

ది. 06. 9. 18న అర్ధరాత్రి సమయంలో నున్న పోలీస్‌స్టేషన్ పరిధి రాధానగర్‌లో ఒక ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు ఒంటరిగా ఉన్న 52 సం॥ల కారుమూడి అంజలి అనే మహిళను హత్య చేసి, అనంతరం ఆమె వంటిపై ఉన్న బంగారు ఆభరణాలు దోచుకున్న ఘటన చోటుచేసుకుంది.

**పోలీసు దర్యాప్తు :**

జరిగిన సంఘటనపై సమాచారం అందుకున్న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్. ద్వారకా తిరుమలరావు ఆదేశాలపై క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ గారు నగర పోలీసు అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది. విజయవాడ నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లో మరియు నగరం నుండి బయటకు దారితీసే అన్ని రహదారుల్లో నగర పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు నేరం జరిగిన ప్రదేశంలో చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో మరియు నేరం జరిగిన ఇంటికి దారితీసే రోడ్లపై ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల ఫుటేజీని సేకరించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి జరిగిన సంఘటనపై మృతురాలి కుమార్తె మాడ వరలక్ష్మి (34) అనే మహిళ గుర్తు తెలియని వ్యక్తులు నా తల్లి గారిని హత్య చేసి, వంటిపై ఉన్న ఆభరణాలు దొంగిలించినట్లు ది. 6. 9. 18న నున్న పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో సమగ్రంగా దర్యాప్తు చేపట్టడం జరిగింది. జరిగిన సంఘటనపై నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాలను సేకరించడంతో పాటు చుట్టు ప్రక్కల నివాసితులను విచారించడం జరిగింది. ఐతే నేరం జరిగిన విధానం చుట్టు ప్రక్కల నివాసితులు ఇచ్చిన సమాచారం మేరకు తెలిసిన వ్యక్తుల పని అయి ఉండవచ్చనే అనుమానంతో నిఘా ఏర్పాటు చేయడంతో ద్వారా హత్యకు గురైన అంజలి ఇంట్లో అద్దెకు ఉంటున్న రామాని నాగసురేంద్ర మరియు సూరేపల్లి రూపలు నిందితులుగా గుర్తించి ది. 20. 09. 2018న వీరిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దోపిడీ సొత్తు మొత్తం సుమారు రూ. 6 లక్షల విలువైన 28 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

హత్యకు గురైన అంజలికి ఒక ఆడపిల్ల మరియు మగపిల్లవాడు సంతానం కాగా ఇద్దరికి వివాహం చేయగా ఇద్దరు పిల్లలు రాధానగర్‌లోనే మరో చోట నివాసం ఉంటున్నారు. మృతురాలి భర్త వెంకటరెడ్డి కొంత కాలం క్రితం మృతి చెందడంతో రాధానగర్‌లో ఉన్న రెండస్తుల సొంత ఇంటిలో రెండవ అంతస్థులో ఈమె ఒంటరిగా నివాసం ఉంటూ స్థానికంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తుంది. సుమారు సంవత్సరం క్రితం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన రాయని నాగసురేంద్ర (28) మరియు సూరేపల్లి రూప (25)లు మృతురాలి ఇంట్లో అద్దెకు దిగారు. ఆటో డ్రైవర్‌గా పని చేసే నాగసురేంద్రకు వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉండగా భార్యా మరియు పిల్లలను జూపూడిలోని అత్తగారింట్లో వదిలిపెట్టి రూపతో గత కొంత కాలంగా సహజీవనం సాగిస్తూ తరచూ జూపూడి వెళ్ళి భార్యా పిల్లలను చూసి వస్తాడు. అలాగే రూప కూడా మనస్పర్థల కారణంగా భర్త పిల్లలను వదలిపెట్టడం జరిగింది. గత కొంత కాలంగా ఇంట్లో అద్దెకు ఉంటున్న నాగసురేంద్ర మరియు రూపలకు మృతురాలు అంజలి కొంత డబ్బు అప్పుగా ఇవ్వడం జరిగింది. పలు మార్లు అప్పు విషయం గురించి, ఇంట్లో నీళ్ళ మోటారు వినియోగం విషయంలో ఇద్దరితో తరచూ ఘర్షణపడటం జరుగుతుంది.

**(మిగతాది రెండవ పేజీలో.....)**

ఈ క్రమంలో ది.05.09.2018న రాత్రి సుమారు 10 గంటల సమయంలో తన ఇంటి క్రింద నివాసం ఉంటున్న వారితో మాట్లాడిన అంజలి 10.15 గంటల సమయంలో పై అంతస్తుకు చేరుకుని నాగసురేంద్ర మరియు రూపల గదికి వెళ్ళింది. నాగసురేంద్ర మరియు రూపతో మాట్లాడుతూ మాటల మధ్యలో రూపను మరో వ్యక్తిని వివాహం చేసుకుని జీవితంలో స్థిరపడమని సలహా ఇచ్చి నాగ సురేంద్రతో ఘర్షణ పడింది. అంజలి అన్న మాటలకు కోపోద్రిక్తుడైన నాగ సురేంద్ర ఆవేశంతో లేచివచ్చి కుర్చీలో కూర్చున్న అంజలి ముఖంపై బలంగా గుద్దడంతో ముక్కు నుండి రక్తం కారుతూ అంజలి కుర్చీలో నుండి కూలబడి పోయింది. అనంతరం నాగ సురేంద్ర ప్రక్కనున్న గుడ్డతో అంజిలి ముఖంపై ఊపిరాడకుండా అదిమిపట్టగా అంజలి చనిపోయింది. కొంత సమయానికి అంజలి మృతి చెందిందని నిర్ధారించుకున్న సురేంద్ర చనిపోయిన అంజలిని కాళ్ళుపట్టుకుని లాకెళ్ళడానికి వీలుకానందున రూప ఇందుకు సహాయం చేసింది. మృతురాలి ముక్కు నుండి కారిన రక్తం మరకలను శుభ్రం చేశారు. ఆరాత్రి సుమారు 12 గంటల అనంతరం అంజలి మృత దేహాన్ని ఆమె గదికి తీసుకువెళ్ళి బెడ్‌పై పడుకోబెట్టడం జరిగింది. అనంతరం మృత దేహంపై మరియు కబోర్డులో ఉంచిన బంగారు ఆభరణాలు తీసుకుని, ఎటువంటి ఆధారాలు దొరకుండా ఉండేందుకు ఇంట్లో వేలిముద్రలు పడకుండా జాగ్రత్త తీసుకుని, అక్కడక్కడ పడిన రక్తం మరకలను శుభ్రం చేసి, ఇంట్లో వస్తువులను చిందరవందరగా పడేసి ఇంట్లో దోపిడీ దొంగలు పడినట్లు సృష్టించే ప్రయత్నం చేశారు. అనంతరం ఇంటి తాళాలు పక్కన పడేసి, ఇంటి తలుపులు దగ్గరగా వేసి సురేంద్ర దొంగిలించిన బంగారంతో బయటకు వచ్చాడు. రూపను ఇంట్లోనే ఉండమని చెప్పి, నాగ సురేంద్ర దొంగిలించిన బంగారాన్ని తీసుకుని అక్కడి నుండి ఆటో మాట్లాడుకుని జూపూడి తన సొంతింటికి వెళ్ళి, ఇంటి ఎదురుగా ఉన్న పునాదుల్లో బంగారాన్ని దాచిపెట్టి తిరిగి రాధానగర్ చేరుకున్నాడు. రక్తం తుడిచిన గుడ్డను మరియు చనిపోయిన అంజలి సెల్‌ఫోన్‌ను జూపూడి వెళ్ళేటపుడు బందరు కాలువలో పడేశాడు.

నివాసిత ప్రాంతాల్లో సంచలనం కలిగించి సవాల్‌గా మారిన ఈ హత్య దోపిడీ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ అదేశాలపై క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి స్వీయ పర్యవేక్షణలో వివరాలను సేకరించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టడం ద్వారా నిందితులను గుర్తించి ది.20.9.2018న నాగ సురేంద్ర మరియు రూపలను అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి దోపిడీ సొత్తు మొత్తం సుమారు రూ.6 లక్షల విలువైన బంగారు 28 కాసుల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--